# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 73 | వరంగల్ | శనివారం, 29 నవంబర్ 2025 | పేజీలు : 03


## ఎన్నికల ప్రవర్తన నియమావలి
# పక్కాగా అమలు

- గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు రవి కిరణ్


3 లో






## గీత కార్మికులకు ఇచ్చిన హామీలను
# అమలు చేయాలి


2


- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి రమణ


# WANTED
# విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి రమణ

**పాలకుర్తి వాణి, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాలుగో రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి రమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఇప్పటికీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు. కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌ను రూ. 2,000 నుండి రూ. 4,000కు పెంచుతామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తుండగా, అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే దాన్ని రూ. 10 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ ప్రకటించిందని, ఆ మాటను నిలబెట్టుకోలేదని రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి కల్లుగీత సొసైటీకీ 5 ఎకరాల భూమి కేటాయించాలని, కల్లులోని ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టులో వృత్తి కోల్పోయిన గీత కార్మికులకు ఇళ్లు, ఉపాధి కల్పించాల్సిన బాధ్యత



ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కూడా కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం ఒక్క స్కీమ్ కూడా ప్రవేశపెట్టలేదని విమర్శించారు. స్వదేశీ అని నినదించే బీజేపీ నాయకులు స్వదేశీ కల్లు, నీరాను ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్నించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లు గీత వృత్తి చేసేవారందరికీ 'కాటమయ్య రక్షణ కవచం' అందించాలన్నారు.మహాసభల సందర్భంగా ఎం.వి. రమణ రచించిన "మోకు పైలం మోయి గౌడ..." అనే పాటల సీడీని ప్రముఖ కళాకారుడు మానుకోట ప్రసాద్ ఆలపించగా, సుప్రజా హాస్పిటల్స్ ఎండి విజయ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. అలాగే తొట్ల మల్సూర్ గ్రామం చిల్పకుంట్ల నుండి తీసుకువచ్చిన స్మారక జ్యోతిని సభా వేదికపై రమణకు అందజేశారు.మహాసభల సందర్భంగా వేలాది మంది గీత కార్మికులు బాలాజీ రైస్ మిల్ నుండి మోకు, ముస్తాబులు, తాటి, ఈత కొమ్మలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. డప్పుల నాదంతో సూర్యాపేట పురవీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండలం గ్రామాల్లో భారీ ఎత్తున కల్లుగీత కార్మికులు హాజరయ్యారు.



## ఆరు ఉమ్మడి జిల్లాలో సీఎం పర్యటన

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రచార కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారైంది. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా, 3న కరీంనగర్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ ఉమ్మడి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యట చేయనున్నారు.




## బంగారం ఇస్తానని నమ్మించి మోసం

- భార్యాభర్తల అరెస్ట్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన సింగపురం గౌరమ్మ మరియు ఆమె భర్త సింగపురం వెంకటయ్యలు పాలకుర్తి మండలం లో మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి వారికి బంగారం దొరికిందని వాళ్లకు కొంత డబ్బులు ఇస్తే వాళ్ళు అందులో కొంత బంగారం ఇస్తానని ప్రజలను నమ్మించి వాళ్ల దగ్గర డబ్బులు తీసుకొని ప్రజలను మోసం చేస్తూ ఉండేవారు. వీరిపై గతంలో పలు కేసు లు కూడా ఉన్నాయి వీరు బొమ్మగాని పద్మ వద్ద 4,74 ,000 రూపాయలు, మంద రజిత వద్ద 6,07,000 / గాదం జయ వద్ద 5,93 100/ లు మరియు జఫర్గడ్ మండలం కోణాచలం కు సంబంధించిన సుమారు నలుగురు మహిళల వద్ద సుమారు 15 లక్షల రూపాయల వరకు బంగారం ఇస్తానని ఇదే విధంగా మోసం చేసింది గూడూరుకు చెందిన మంద రజిత ఫిర్యాదు మేరకు పాలకుర్తి ఎస్సై డి పవన్ కుమార్ వారిపై కేసు నమోదు చేసి ఈరోజు రిమాండ్ తరలించడం జరిగింది. ఎవరైనా ప్రజలను మోసం చేసే ఉద్దేశంతో అక్రమంగా బంగారం దొరికిందని ప్రజల వద్ద నమ్మించి మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై డి పవన్ కుమార్ కానిస్టేబుల్ రాజకుమార్ హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి రైటర్ యాకయ్యలు పాల్గొనడం జరిగింది.

## ఏసీబీకి చిక్కిన పెద్దవంగర తహసీల్దార్

**రూ.15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహేందర్**


పాలకుర్తి వాణి, పెద్దవంగర : మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. తహసీల్దార్ మహేందర్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామం పడమటి గోదావరి తండాకు చెందిన వ్యవసాయ రైతు భూక్య బాలు తన తండ్రి అయినా భూక్య స్వామి ఇటీవల మరణించారు. తండ్రి పేరు



మీద ఉన్నటువంటి 3.09 ఎకరాల వ్యవసాయ భూమిని తన పేరు మీద మార్చడం కోసం స్థానిక ఎమ్మార్వో మహేందర్ ను కలువగా రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. రైతు అంత డబ్బు ఇవ్వలేనని వేడుకున్న వినకపోవడంతో చివరకు రూ.15 వేలు ఇస్తానని ఒప్పుకున్నారు. ఏసీబీ అధికారులను సంప్రదించగా శుక్రవారం ఎమ్మార్వో మహేందర్ తన డ్రైవర్ ద్వారా తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు. ఎమ్మార్వో మహేందర్, డ్రైవర్ గౌతమ్‌ను అదుపులోకి తీసుకున్నామని చట్ట ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏసీబీ సిబ్బంది ఎల్. రాజు, ఎస్.రాజు పాల్గొన్నారు.

## కిష్టాపురం సర్పంచ్ ఏకగ్రీవం

పాలకుర్తి వాణి, రాయపర్తి : గ్రామ అభివృద్ధికి పనిచేసే నాయకుడిని ఎన్నుకుంటే, ఐదు సంవత్సరాలు పాటు గ్రామ అభివృద్ధి ముందుకు వెళుతుందనే ఆలోచనతో కిష్టాపురం గ్రామ ప్రజలు ఒక తాటిపై నిలిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం,రాయపర్తి మండలం,కిష్టాపురం గ్రామ సర్పంచ్ గా కొండం రంగారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు గ్రామస్తులు పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ తో పాటు 8 మంది వార్డ్ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కొండం రంగారెడ్డి బ్రదర్స్ గ్రామానికి చేసిన సేవా కార్యక్రమాలకు కృతజ్ఞతగా గ్రామస్తులంతా ఏకమై పార్టీలకతీతంగా సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.






# సృజనాత్మక కోసం వైజ్ఞానిక ప్రదర్శనలు

- పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లాస్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులు శుక్రవారం స్థానిక సాన్ మారియా ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ కన్వీనర్,అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా విద్యాధికారి పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సైన్స్ ఫెయిర్ 333, ఇన్స్పైర్ 77 ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి , సైన్స్ అధికారి ఉపేందర్, సైన్స్ ఫెయిర్ కో కన్వీనర్ ఏఎంవో శ్రీనివాస్, సైన్స్ ఫెయిర్ జాయింట్ కన్వీనర్ ఎంఈఓ శంకర్ రెడ్డి, ఏసీజి రవి కుమార్ , సీఎంఓ నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి , డిసిపి సెక్రటరీ చంద్రబాన్ , పాఠశాల కరస్పాండెంట్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.





# కేజీకేఎస్ మహాసభలకు తరలిన గీత కార్మికలు

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహా సభలను విజయవంతం చేయాలని ఉద్దేశంతో దేవరుప్పుల మండలం పెద్దమడుర్ గ్రామం నుండి కేజీ కేస్ , గౌడ సంఘ నాయకులు భారీగా తరలి వెళ్తున్న సందర్భంగా దేవరుప్పుల మండలం కేంద్రంలో సంఘం రాష్ట్ర నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. మద్యం షాపులలో రిజర్వేషన్ పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదని చెప్పారు. కల్లుగీత సొసైటీలకు ఇచ్చినట్లయితే ఆర్థికంగా గీత కార్మికులకు ఉపయోగం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రమాదానికి గురైన గీతా కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్ర్కేషియా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, రక్షణ కవచాలను తక్షణమే అందించాలని,50 ఏండ్లు నిండిన వృత్తిదారుల అందరికీ పెన్షన్, కార్మికులకు ద్విచక్ర వాహనాలను ప్రభుత్వం ఉచితంగా అందించాలని కోరారు. జీవో 560 ప్రకారం ప్రతి గ్రామంలో తాటి, ఈత చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు.జిల్లా కేంద్రంలో తాటి, ఈత ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.4 వేల పింఛన్ తో పాటు ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దమడుర్ గ్రామ గౌడస్తులు, నాయకులు పాల్గొన్నారు.





# నామినేషన్ల కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలన

**పాలకుర్తి వాణి, వరంగల్:** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కోనాయమాకుల క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా 30వ తేదీ నుండి క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ కు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్ల గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలలో నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్న నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ వేసే అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అనంతరం గీసుకొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంను పరిశీలించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యాంశాన్ని కలెక్టర్ బోధించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈవో రామ్ రెడ్డి, సంగెం తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావలి పక్కాగా అమలు



**పాలకుర్తి వాణి, జనగామ:** గ్రామపంచాయతీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలకులు నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు ఉండాలని గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు, రవి కిరణ్ అన్నారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. మూడు దశల్లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు, బ్యాలట్ బాక్స్లు, రవాణా, జోన్లు, రూట్, అన్ని అంశాల్లో పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. అబ్జర్వర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా పాటించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ లో ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకువాలని సూచించారు. రఘునాథ్ పల్లి, నీడిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ తో కలిసి అబ్జార్వర్ సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341